## శాలివాహన చక్రవర్తి వేశంలో స్వతంత్ర అభ్యర్థిగా
# నామినేషన్ వేసిన డాక్టర్. వీర భోగ వసంత రాయలు

ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :
వచ్చేనెల ( నవంబర్ 11 వ తారీకు ) జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో జరిగే ఉప ఎన్నికలో భాగంగా నామినేషన్ చివరి రోజు అయిన మంగళవారం అశ్వరతం పై ఊరేగింపుగా వచ్చి నామినేషన్ దాఖలు ఊరేగింపుగాచేశారు డాక్టర్ కె.వీర భోగ వసంత రాయలు ప్రజాపతి. మామూలుగా నామినేషన్ కార్యక్రమానికి భారీ ర్యాలీతో ఓపెన్ టాప్ జీపులో వస్తూ ఉంటారు కానీ ఈయన వారి సాంప్రదాయ ఆచరణలో భాగంగా విచిత్ర వేషధారణలో శాలివాహన చక్రవర్తి గెటప్‌లో (డాక్టర్ కె వీర భోగ వసంత రాయలు) జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా షేక్పేట్ ఎమ్మార్వో ఆఫీస్‌లో నామినేషన్ దాఖలు చేశారు. ఆన్లైన్లో నామినేషన్ విధానాన్ని ఉపయోగించుకున్న మొట్టమొదటి ఒకే ఒక వ్యక్తిగా డాక్టర్ కె.వీరబోగ వసంత రాయలు ని రిటర్నింగ్ ఆఫీసర్ అభినందించారు. వీర భోగ వసంత రాయలు మాట్లాడుతూ సమస్యలను ప్రశ్నిస్తూ,డబ్బు ప్రభావం లేనటువంటి స్వచ్ఛమైన ఎన్నికలు జరగాలని, ప్రజల కోసం పనిచేసేటువంటి వ్యక్తులనే ఎన్నుకోవాలని గతంలో మునుగోడు, ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేశానని, రాజకీయాల్లో జరుగుతున్న ధన ప్రభావాన్ని






పూర్తిగా నిర్మూలించి స్వచ్ఛమైన రాజకీయాలకి నాంది పలకాలని ముఖ్యంగా యువతకి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఆయనను మా ఎ.ఎం. న్యూస్.జూబ్లీహిల్స్ నియోజకవర్గ రిపోర్టర్ మీరు ఈ గెటప్ లో వచ్చారు అని అడగగా కొన్ని ఏళ్ళ క్రితమే శక పురుషుడు అయినటువంటి శాలివాన చక్రవర్తి భారత దేశం మొత్తాన్ని ఏలినటువంటి గొప్ప చక్రవర్తిగా మనం చరిత్రలో చదువుకున్నాం కానీ నేడు అదే కులానికి చెందినటువంటి నేను దక్షిణ ప్రజాపతి వంశస్తులమని తెలిపారు. మా కులం నుంచి ఒక్కరు కూడా ఇంతవరకి అసెంబ్లీలో అడుగు పెట్టకపోవడం బాధాకరం అని, ప్రభుత్వాలు నామినేటెడ్ పదవులు కూడా ఇవ్వడానికి మొగ్గు చూపకపోవడం చాలా దుర్మార్గంమైనటు వంటి అంశంగా భావిస్తూ శాలివాహనులైనటువంటి కుమ్మరి సమాజానికి సమానమైన వాటా ఇవ్వాలని అన్ని రాజకీయ పదవుల్లో రాజకీయ అంశాల్లో అవకాశాలు కల్పించాలని అందుకు నేను సమాజంలోని చైతన్యం కోసం జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎన్నికలో పోటీ చేయడానికి ముందుకు వచ్చానని తెలిపారు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో స్వచ్ఛమైన ఓటర్లు అర్థం చేసుకొని నాకు మీ అమూల్యమైన ఓటు వేయాల్సిందిగా అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో వారుఈ కార్యక్రమంలో వారి వెంట అధికసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

### పోలీస్ సిబ్బందితో దీపావళి జరుపుకున్న
## ఎస్.ఎస్.ఎస్ యువసేన సభ్యులు

ఏ ఎం న్యూస్ ఓయూ:




దీపావళి పండుగను పురస్కరించుకుని లిఎస్.ఎస్.ఎస్ యూవసేన వ్యవస్థాపకుడు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాజీ సైనికుడు మామిడాల సంతోష్ రెడ్డి నాచారం పోలీస్ స్టేషన్ సిబ్బందికి మిఠాయిలు, టపాకాయలు పంపిణీ చేసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంతోష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల భద్రత, శాంతి, సౌభ్రాతృత్వ వాతావరణం కోసం నిరంతరం శ్రమిస్తున్న పోలీస్ సిబ్బందికి మన సమాజం ఎప్పుడూ రుణపడి ఉంటుందన్నారు.వారి సేవలు దేశానికి పునాదుల వంటివి అని తెలిపారు. సమాజం సురక్షితంగా ఉందంటే ఆది పోలీసుల కృషి అన్నారు.ఈ కార్యక్రమంలో నాచారం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మామిడాల రాజా రెడ్డి, ఇంటెలెక్చువల్ ఫోరమ్ జేఏసీ కన్వీనర్ రాంబాబు,ఎస్ ఎస్ ఎస్ యూవసేన సభ్యులు ముసుకుల లోకేందర్ రెడ్డి, మహేష్, లక్ష్మణ్, రాజశేఖర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీవన్, సాయి ప్రసాద్, విజయ్ సింగ్, అరెల్లా శ్రీధర్, శ్రీకాంత్, అక్షంత్ పడాల, రాజు, గణేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్‌లో ఘనంగా సదర్ మేళా ఉత్సవాలు

ఏ ఎం న్యూస్ ఓయూ:



దీపావళి పర్వదినం సందర్భంగా మల్లాపూర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో సదర్ సమ్మేళన ఉత్సవ్ 2025 ఘనంగా నిర్వహించారు. దున్నపోతులను అందంగా ముస్తాబు చేసి భాజా భజంత్రీలతో, డప్పు చప్పుళ్ళు డీజేతో డాన్సుల తో దున్నపోతులను ఊరేగించారు. ఈ ఊరేగింపులో యువత డ్యాన్సులు చేస్తూ సందడి చేశారు. యాదవులు యాదవ సంఘం నాయకులు కార్యకర్తలతో పాటు స్థానిక ప్రజలందరూ ఈ సదర్ ఉత్సవాల్లో భాగస్వామ్యం అయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యాదవ సంఘం సభ్యుల ను శాలువాతో సన్మానించారు.

## బస్తీ దావకానకు సుస్తీ...
### బి ఆర్ ఎస్ నేత ఎర్రబెల్లి సతీష్ రావు...

ఏ ఎం న్యూస్ శేర్లింగంపల్లి :
తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కెసిఆర్ హయాంలో ప్రారంబించిన బస్తీ దావకానాలు ప్రస్తుత పరిస్థితుల్లో విధంగా ఉన్నాయో తెలుసుకోవాలని, బస్తీ దావకానాలకు సుస్థి ఏర్పడిందని శేర్లింగంపల్లి నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు ఆరోపించారు. బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె టి ఆర్ ఆదేశాల మేరకు మంగళవారం ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ, ఎన్టీఆర్ నగర్ లోని బస్తీ దావకాన నిర్వహణ పనులను ఎర్రబెల్లి పరిశీలించారు. ఈ సందర్భంగా బస్తీ దావకానాలలో సకాలంలో నిధులు మంజూరు చేస్తున్నారా లేదా, దావకానలో పని చేస్తున్న సిబ్బందికి వేతనాలు సకాలంలో ఇస్తున్నారా లేదా, దావకానకి వచ్చే పేషెంట్స్ కి ఎలాంటి చికిత్సలు నిర్వహిస్తున్నారో ఇతర ముఖ్య వసతులు కల్పిస్తున్నారా లేదా అనే విషయాల్ని దావకానలోని సిబ్బందిని ఎర్రబెల్లి సతీష్ రావు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సతీష్ రావు మాట్లాడుతూ ప్రతీ పేద వాడి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని వారికి అందుబాటులో ఉండేలా రాష్ట్రం అంతటా ఈ బస్తీ దావకానాలను ప్రారంభించారు కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఈ దావకానలను పట్టించుకోవడమే లేదు అన్నారు. బస్తీ దావఖానాలలో చాలా వరకు మందుల కొరత ఉంది, కొన్ని టెస్టులకు కావాల్సిన పరికరాలు కూడా లేకపోవడంతో సిబ్బంది కూడా ఏమీ చేయలేకపోతున్నారు. దావకాన పరిసరాల్లో కూడా శుభ్రంగా లేకుండా పోయింది, కనీసం అందులో పనులు చేస్తున్న సిబ్బందికి కూడా సకాలంలో వేతనాలు ఇవ్వక వారు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. ఈ సమస్యలన్నీ ఇప్పటికైనా దృష్టిలో పెట్టుకుని తక్షణమే పరిష్కరించాలని సంబందిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ కార్యకర్తలు రాము, శ్రీనివాస్, వెంకటేష్, రాములు గౌడ్, సాయి, రమేష్ సాగర్, శ్రీకాంత్, ఖాజా, ఫజల్, సురేష్, నవీన్, నాని, ప్రీతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



### జూబ్లీహిల్స్ బిజెపి అభ్యర్థి నామినేషన్
## ర్యాలీలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు...

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :
జూబ్లీహిల్స్ ఉపఎన్నికల సందర్భంగా భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి నామినేషన్ ర్యాలీలో అభ్యర్థి విజయాన్ని కోరుకుంటూ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కూకట్ పల్లి నియోజకవర్గం నాయకులతో కలిసి నామినేషన్ ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం రాజేశ్వరరావు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రజల ఆశీస్సులతో లంకల దీపక్ రెడ్డి ఘన విజయాన్ని సాధించి, ప్రాంత అభివృద్ధికి బీజేపీ పాలనను తీసుకువస్తారని అన్నారు. ప్రజల సేవే తమ పార్టీ లక్ష్యమని, అభివృద్ధి, పారదర్శకత, సంక్షేమ పాలన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే కూకట్ పల్లీ నుంచి భారీ స్థాయిలో కార్యకర్తలు ర్యాలీలో పాల్గొని బీజేపీ బలం, ఐక్యతను ప్రతిబింబించారని ఆయన పేర్కొన్నారు.



### పలు డివిజన్‌లలో సదర్ ఉత్సవాలకు హాజరైన మాగంటి సునీత

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :
బి ఆర్ ఎస్. పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత జూబ్లీహిల్స్ నియో జకవర్గం లో పలు డివిజన్లు జరిగిన సదర్ ఉత్సవాలకు కమిటీ వారి ఆహ్వాన మేరకు మంగళవారం సదర్ ముఖ్యఅతిథిగా హాజరై శ్రీకృష్ణ భగవానుని ఆశీర్వాదం తీసుకున్నారు. విషయానికొస్తే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యాదవుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించే సదర్ ఉత్సవాల లొ భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని శ్రీనగర్ కాలనీ, బోరబండ డివిజన్లలోనీ యాదవ సం ఘం ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ ఉత్సవాలలో మాగంటి సునీత గోపీనాథ్ హాజ రయ్యారు. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు వారిని శాలువాతో ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో యాదవ సోదరులు వారి కుటుంబాలతో అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## తన శ్రీవారి గెలుపుకై ప్రచారం చేసిన వర్షా యాదవ్

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :
కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వి నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా జరుగుతున్న ప్రచారాల్లో భాగంగా వి. నవీన్ యాదవ్ శ్రీమతి వి. వర్షా యాదవ్ మంగళవారం యూసుఫ్ గూడ డివిజన్ లోని ఎల్.ఎన్.నగర్, ( లక్ష్మీనరసింహనగర్) లోని ప్రతి ఇంటికి, యూసుఫ్ గూడా డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,వివిధ హెూదాల నాయకులు, మహిళా నాయకు రాళ్లు, కార్యకర్తలు, తో కలిసి వెళ్లి కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పథకాల కరపత్రాలను పంచి, తన శ్రీవారు అయిన వి. నవీన్ యాదవ్ ను గెలిపించాలని అభ్యర్థించారు మసీద్ పక్క సందులో, కమిటీ హాల్ ప్రాంతాలలో పాదయాత్ర సాగుతూ 8-3-234/66/%ఖ%/19 లో నివాసం ఉంటున్న యాదయ్య ఇంటికి వెళ్లారు వారి ఇంట్లో వర్షా యాదవ్ కి ఘన స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించి, హారతి ఇచ్చి స్వాగతం పలికారు నాగమణి, వైష్ణవి తో పాటు శంకర్. ఈ సందర్భంగా వర్షా యాదవ్ మాట్లాడుతూ వచ్చేనెల( నవంబర్ 2025) 11 వ తారీకు జరిగే ఉప ఎన్నికలు హస్తం గుర్తుకి ఓటు వేసి తన శ్రీవారిని గెలిపించాలని ప్రతి ఓటర్ ని కోరారు ఈ కార్యక్రమంలో వర్షా యాదవ్ తో నవీన్ యాదవ్ కుటుంబ సభ్యులు వసంత యాదవ్, ధనలక్ష్మి యాదవ్ పాల్గొన్నారు



### తన పుట్టినరోజు సందర్భంగా
## మాగంటి సునీత ఆశీర్వాదం తీసుకున్న నవీన్ పటేల్

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :
బి.ఆర్.ఎస్. పార్టీ (జూబ్లీహిల్స్ నియోజకవర్గం) యువ నాయకుడు, పోగుల నవీన్ పటేల్ జన్మదినం మంగళవారం (21/10/2025). తన జన్మదినం సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత ను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు వారితో పాటు రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, ని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నర్సింగ్ దాస్, సురేందర్ యాదవ్, బసవరాజు, ఫహీమ్, వాసాల వెంకటేశ్వర్ పటేల్, తలారి వెంకటేష్, ప్రసాద్ చౌదరి తదితరులు పాల్గొని నవీన్ పటేల్ కు శాలువాతో ఘనంగా సన్మానించి, వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు



### వేలాదిమంది కార్యకర్తలతో వెళ్లి,
## నామినేషన్ దాఖలు చేసిన లంకాల దీపక్ రెడ్డి

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :
వచ్చేనెల 11 (నవంబర్ 2025)వ తారీకు జరిగే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక లొ భాగంగా నామినేషన్ల ప్రక్రియ చివరి రోజైన మంగళవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి లంకాల దీపక్ రెడ్డి వేలాదిమంది పార్టీ కార్యకర్తలతో కలిసి షేక్పేట్ ఎమ్మార్వో ఆఫీస్ కి వెళ్లి రిటర్నింగ్ ఆఫీసర్ సాయిరాం కి నామినేషన్ దాఖలు చేశారు ఈ కార్యక్రమంలో వారితోపాటు బంగారు ప్రశాంత్, అడ్వకేట్ నీలం భార్గవ్ పాల్గొన్నారు




### శ్రీకృష్ణనగర్‌లో ప్రచారం
## నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :



తెలంగాణ రాష్ట్ర,జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా యూసుఫ్ గూడా డివిజన్(జూబ్లీహిల్స్ నియోజకవర్గం) పరిధిలోని శ్రీకృష్ణ నగర్ ఏ బ్లాక్ లో కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు, మహిళా నాయకు రాళ్లుతో మంగళవారం (21/10/2025) కలిసి వెళ్లి కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పథకాల కరపత్రాలను పంచి అభ్యర్థి వి.నవీన్ యాదవ్ ను గెలిపించాలని కోరారు కృష్ణానగర్ అంటే కాంగ్రెస్, కాంగ్రెస్ అంటే కృష్ణానగర్ అనే రీతిగా పాదయాత్రని నిర్వహించి ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఓటర్ ని కలిసి వచ్చేనెల( నవంబర్ (2025) 11 వ తారీకు జరిగే ఉప ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు వేయాలని కోరారు.



### మాలల రణభేరి మహా సభను విజయవంతం చేయాలి: జి. చెన్నయ్య


ఏ ఎం న్యూస్ ఓయూ:



మాలల సింహగర్జన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలనీ మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి. చెన్నయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు మాలలను చైతన్యం చేసే కార్యక్రమంలో భాగంగా తార్నాక డివిజన్ చింతల్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్నాహక కార్యక్రమానికి చెన్నయ్య ముఖ్యతిథిగా హాజరై మాలల రణభేరీ మహాసభ సభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణతో మాలలకు 5 శాతం రిజర్వేషన్ కెటాయించి తమను అన్యాయం చేసిందన్నారు. రోస్టర్ పాయింట్ 1 శాతం ఉన్న వారికంటే 5 శాతం ఉన్న మాలలకు సబ్ కమిటీ మంత్రులు కుట్ర చేశారనీ ఆరోపించారు. ఈ కుట్రలను త్రిప్పికొట్టి మాలల న్యాయ బద్దమైన హక్కుల సాధన కోసం నవంబర్ 23న సరూర్ నగర్ స్టేడియంలో లక్షలాది మందితో మాలల సింహగర్జన సభను నిర్వహించి మాలల సత్తా చాటుతామన్నారు. కావునా రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల నుంచి మాలలు తరలి రావాలన్నారు. తార్నాక నుంచి అధిక సంఖ్యలో తరలి వెళ్తామని తుంగ లక్ష్మణ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్య క్షులు డా. బూర్గుల వెంకటేశ్వర్లు, తార్నాక డివిజన్ అధ్యక్షులు మహేశ్, ప్రధాన కార్యదర్శి ఎం. రాజయ్య, కరుణాకర్, మహేశ్, నవీన్, పరశురాం, నరసింగారావు, మనోహర్, హరిబాబు తదితరులున్నారు.

### ఇఫ్లూ వద్ద రోడ్డు ప్రక్కన ఆగి ఉన్న
## ట్రక్కు ఢీ కొట్టిన ద్విచక్ర వాహనదారుడు..
### తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ యువకుడు మృతి

ఏ ఎం న్యూస్ ఓయూ:
ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డు ప్రక్కన ఆగి ఉన్న వాహనం ట్రక్కు ఢీ కొని తీవ్ర గాయాలతో గాంధీ హాస్పిటల్లో చికిత్స పొందుతూ ఓ యువకుడు మృతి చెందిన సంఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీసు స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వారసిగూడ శ్రీనివాస్ నగర్ కాలనీకి చెందిన జె. రోహిత్(22) ఇంటర్ డిస్ కంటిన్యూ, దీపావళీ వేడుకలను పురష్కరించుకుని గత రాత్రి ఈనెల 20న రోహిత్ తన స్నేహితులను కలిసి వస్తాననీ ద్విచక్ర వాహనంపై (స్కూటీ పెస్ట్ ఏపి 10ఏజె4561) వెళ్లాడు. తిరిగి ఇంటికి వెళుతున్న క్రమంలో సీతాఫల్మండి ఫ్లైఓర్బై వెళుతూ ఇఫ్లూ వద్ద రోడ్డు ప్రక్కన ఆగి ఉన్న ట్రక్కు ఢీకొట్టాడు. రోడ్డు ప్రమాదం సంఘటన తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని ఈ ప్రమాదంలో తీవ్రగాయాలతో పడి ఉన్న రోహిత్ను 108 అంబులెన్స్ ద్వారా చికిత్స నిమిత్తం గాంధీ హాస్పిటల్ కు తరలించారు. చికిత్స పొందుతూ ఈనెల 21న సాయంత్రం రోహిత్ మృతి చెందినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## ఇంటర్ విద్యార్థినీ అదృశ్యం..

ఏ ఎం న్యూస్ ఓయూ:
ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థినీ అదృశ్యమైన సంఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీసు స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మాణికేశ్వరన్నగర్కు చెందిన సయ్యద్ సమరా పెద్ద కుమార్తె సమీనా బేగం(16) ఇంటర్ చదువుతుంది. సరిగ్గా చదవడం లేదనీ తల్లి తన కూతురును ఈ నెల 18న మందలించింది. దీంతో మనస్తాపం చెందిన సమీనా భేగం మరుసటి రోజు ఈ నెల 19న మధ్యాహ్నం ఇంట్లో నుంచి చెప్పాపెట్టకుండా వెళ్లిపోయింది. ఇప్పటికీ తిరిగి రాలేదు. ఆమె ఆచూకి కోసం బంధు మిత్రుల వద్ద ఎంత వెతికినా ఫలితం లేదు. దీంతో తల్లి ఓయూ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



### మాణికేశ్వరనగర్కు 'అంతిమయాత్ర రథం' వాహనం వితరణ

ఏ ఎం న్యూస్ ఓయూ:



మాణికేశ్వర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం ఆదివారం నిర్వహించారు. బస్తీలో నెలకొన్న సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా అసోసియేషన్ సభ్యులంతా మాట్లాడారు. అసోసియేషన్ ద్వారా మాణికేశ్వర్ నగర్ బస్తీకి 'అంతిమ యాత్ర రథం' వాహనాన్ని, వితరణగా ఇవ్వాలనీ ఈ సమావేశంలో తీర్మాణించారు. ఈ మేరకు ఆ వాహనం నిమిత్తం రూ.50 వేలు గండికోట కుమార్ అందజేయగా, ఇతర సభ్యులు తమ వంతు ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. మాణికేశ్వర్నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.కుమార్, ఉపాధ్యక్షులు మల్లికార్జున్. ప్రధాన కార్యదర్శి అంజనేయులు, ఆర్గనైజింగ్ సెక్రటరీ బోదాస్ నరసింహ, జాయింట్ సెక్రటరీ, హరి, కోశా ధికారి పి. శ్రీనివాస్, ఆర్గనైజర్ వెంకటేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ అరుణ్ కుమార్ తదితరులున్నారు. అంతిమ యాత్ర రథానికి ఆర్థిక సహాయం అందించిన గండికోట కుమార్ను అసోసియేషన్ ఘనంగా సన్మానించారు.

## డిసిసిబిలో ఘనంగా దీపావళి వేడుకలు

ఏఎం న్యూస్/ఇబ్రహీంపట్నం:



నాంపల్లి లోని డీసీసీబీ ప్రధాన కార్యాలయంలో దీపావళి పండుగ సందర్భంగా పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో టీజీ క్యాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య పాల్గొని పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. సీఈఓ భాస్కర సుబ్రహ్మణ్యం, జిఎం ప్రభాకర్ రెడ్డి, ఫణి శ్రీరామ్, ఏజీఎం రజిని, శ్రీనివాస్, బ్యాంకు సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సత్తయ్య ప్రజలందరికీ, రైతు సోదరులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

### ఉమ్మడి రాష్ట్రాల తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్
### రీజినల్ చైర్మన్ మరియు అడ్మిన్‌గా రంగు మల్లికార్జున్ గౌడ్..

ఏ ఎం న్యూస్ ఓయూ:
హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నేషనల్ చైర్మన్ తల్లూరి ప్రసన్న కుమార్ మంగళ వారం తెలంగాణ రాష్ట్రానికి చెందిన కరాటే రంగు మల్లికార్జున్ గౌడ్ ఉమ్మడి రాష్ట్రాల తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రీజినల్ చైర్మన్ మరియు అడ్మిన్ గా నియమించారు తల్లూరి ప్రసన్నకుమార్ మాట్లాడుతూ మల్లికార్జున్ గౌడ్ గత 30 సంవత్సరాల పైగా రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషిస్తూ సోషల్ వర్క్ ని గమనిస్తూ ఉమ్మడి రాష్ట్రాల 18 సంవత్సరాల కరాటే అసోసియేషన్లకు అధ్యక్షుడిగా వారు నిర్వహించగా మరియు ఎంతోమందికి జీవనోపాధితోపాటు వారి సూచన మేరకు ప్రతి ఒకరి ఎదుగుదలకు తన తోచిన విధంగా సూచనలు సలహాలు ఇస్తూ ఆర్గనైజేషన్లకు ఎంతో కట్టుబడి ముందుకు వెళుతూ ఉమ్మడి రాష్ట్రాలలో స్పోర్ట్స్ విభాగంలో ఏ కార్యక్రమం నిర్వహించిన తను ఏమీ ఆశించకుండా ఆ నిర్వాహకులకు తోడుగా సహాయపడుతూ వచ్చిన విద్యార్థి విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారు చేస్తున్న సేవలను గమనిస్తూ ముందంజలో ఉండేందుకు వారి యొక్క ప్రయత్నాన్ని గుర్తించి హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా లో వారికి రీజినల్ చైర్మన్ , అడ్మిన్ బాధితులను అప్పజెప్పడం జరిగినది. కరాటే మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ ఇంత గొప్ప అవకాశాన్ని నా కల్పించిన నేషనల్ చైర్మన్ ప్రసన్నకుమార్ గారికి మరియు హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా HRPCI సంస్థకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ భవిష్యత్తులో కార్యచరణ పై అందరితో స్వయభావంతో ముందుకు వెళ్తానని రెండు రాష్ట్రాల్లో HRPCI సంస్థని అభివృద్ధి పరిచేందుకు ప్రజలకు చైతన్యం తెచ్చే విధంగా ముందుకు వెళ్తానని తెలియజేశారు.



